ఉదయం
ఎడిటర్: సి. శేఖర్ యం

# కించమండలో ముమ్మరంగ పరిశుద్య పనులు

/అరకులోయ ఉదయం న్యూస్/

డుంబ్రిగూడ మండలం కించమండ గ్రామంలో జరుగుతున్న పరిశుద్ధ పనులను గ్రామ సర్పంచ్ హెచ్ బి చెల్లమ్మ దగ్గరుండి పర్యవేక్షించారు ఏ విధంగా చెత్త సేకరణ చేస్తున్నారన్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు గ్రామస్తులకు చెత్త సేకరణ వల్ల కలిగే అనర్థాలు ప్రయోజనాలను గురించి వివరించారు పరిశుభ్రంగా లేకపో తే అనేక వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు సంతృప్తికరంగా ఉన్నాయని అన్నారు డ్రైనేజీ ఉన్న చెత్త పూడిక తీత జరిగిందని అన్నారు ప్రస్తుతం ఏపిడిమిక్ సీజల్ కావడంతో దుకాణ దారులు ప్లాస్టిక్ రహిత కించమండ లక్ష్యసాధనలో ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు పరిశుభ్రంగా పాటించవలసిన ఆవశ్యకత ఉందన్నారు ఈగలు దోమలు వ్యాప్తిని నిరోధించి అంటురోగల బారిన పడకుండా తీసుకొనే ముందస్తు చర్యలు అని తెలిపారు మంచి నీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తూ మంచినీటిని సరఫరా చేస్తున్నామని సర్పంచ్ హరి బారికి చెల్లమ్మ తెలిపారు

# సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమం

## ఆర్టీసీ రీజినల్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర

/అరకులోయ ఉదయం న్యూస్/



అరకులోయ నియోజకవర్గ అరమ పంచాయితీ బడిమెల గ్రామంలో సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమంలో అరకులోయ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఆర్టీసీ విజయనగరం రీజినల్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర ఆధ్వర్యంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటి ఇంటికి వెళుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు గూర్చి వివరిస్తూ రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు బడిమెల గ్రామస్తులు దొన్నుదొర దృష్టికి సమస్యలు తీసుకుచ్చారు ప్రధానంగా గ్రామంలో సి.సి రోడ్డు లేక వర్షాకాలంలో చాలా ఇబ్బంది పడుతుమని త్రాగునీరు లేక తీవ్ర ఇక్కట్లు పడుతున్నామని,ప్రభుత్వం నుండి గృహాలు మంజూరు చేయించే విధంగా చూడాలని గ్రామ మహిళలు వేడుకున్నారు. సానుకూలంగా స్పందిస్తూ గ్రామంలో అన్ని సమస్యలకు పరిష్కారనికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కిల్లో ఆనందరావు మాజీ సర్పంచ్ పాంగి సుబ్బారావు క్లస్టర్ ఇన్చార్జి కొర్ర నాగరాజు బూత్ ఇంచార్జి తాంగుల కోగేశ్వర రావు వెంకట రావు సిద్దు అరకు అసెంబ్లీ కో ఆర్డినేటర్ బాలుదొర తదితరులు పాల్గొన్నారు.

# కడప నగర పాలక సంస్థ నందు

## పనిచేస్తున్న అదనపు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

## ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు...

కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి



కడప మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గారికి మరియు అడిషనల్ కమిషనర్ గారికి విన్నపత్రం అందించడం జరిగినది. ప్రధాన సమస్యలు 12000 ఇస్తున్న వేతనాన్ని 16,000గా ఇవ్వాలని అలాగే వారికి పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఇతర సమస్యలు తక్షణం పరిష్కరించాలని పాలకవర్గాన్ని అధికార వర్గాన్ని కోరడం జరిగింది ఈ సందర్భంగా కడప నగర మేయర్ గారు మాట్లాడుతూ మేము అధికారంలో ఉన్నప్పుడు ప్రతి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశాము అలాగే కొన్ని ప్రధానమైన సమస్యలను పరిష్కరించడం జరిగింది ఇప్పుడు కూడా మీరు అడుగుతున్నది న్యాయమైన సమస్యలు అడుగుతున్నారు మేము మా పాలకవర్గంలో చర్చించుకుని ఖచ్చితంగా ఇవ్వడానికి కృషి చేస్తామని
అని అన్నారు. నగర మేయర్ గారు హామీ ఇచ్చారు అనంతరం అడిషనల్ కమిషనర్ గారు మేము ప్రభుత్వం దృష్టికి మరియు పాలకవర్గం దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యలు పరిష్కరిస్తామని వివరించారు
అనంతరం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు అనుబంధం నగర కమిటీ నగర అధ్యక్షులు సుంకరి రవి, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుపాటి శ్రీరామ్ నగర ఉపాధ్యక్షులు ఇత్తడి ప్రకాష్, మున్సిపల్ యూనియన్ డ్రైవర్ల కమిటీ కార్యదర్శి సుంకర కిరణ్, అధ్యక్షులు శ్రీధర్ బాబు, కార్మికులు నగర కమిటీ సభ్యులు నాగరాజ్, మాట్లాడుతూ ఎదుర్కొంటున్నంటి ఈ సమస్యల పైన మరనీ ఆందోళనలకి శ్రీకారం చుట్టి మన సమస్యలు పరిష్కారం చేసుకోవాలని కార్మికుల్ని ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కార్మికుల కమిటీ సభ్యుడు
జి హరికృష్ణ,రాజు,పెంచలయ్య జాను, బర్న ,దాసు,అబ్రహం,సాయి నాగరాజు, కొండయ్య,ఏసన్న ఉష, రెడ్డమ్మ, భవాని, బేబమ్మ, మరియు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు అభినందనలతో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ %జ×ఖ% అనుబంధంకడప నగర కమిటీ

# ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

## నక్కల దిన్నె పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ కావ్య మాధురి.




మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి

చాపాడు మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో చిన్న గురువలూరు సచివాలయం పరిధిలో చిన్న గురువలూరు గ్రామంలో ప్రభుత్వ బాలుర సంక్షేమ వసతి గృహంలోని విద్యార్థులకు నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కావ్య మాధురి, వసతి గృహ సంక్షేమాధికారి (వార్డెన్) పి.నాగకుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కావ్య మాధురి మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ పరీక్షలు చేయించుకున్న ప్రతి ఒక్కరు మందులు తీసుకుని చికిత్స పొందాలన్నారు.డాక్టర్ కావ్య మాధురి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణం మార్పుల మూలంగా అంటు వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాటిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ముందస్తు వైద్య పరీక్షలు, వైద్య శిబిరం, చేపట్టడం జరిగిందని, హాస్టల్ విద్యార్థులకు
ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మీకు సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్సలు పొందాలన్నారు. వ్యాధుల గురించి వైద్య సిబ్బందికి తెలియజేసి ఎప్పటికప్పుడు వైద్య చికిత్స పొందాలన్నారు.జూలై నెల ఒకటవ తేదీ నుండి 31 వ తేదీ వరకు డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత ను గూర్చి ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య విశదీకరించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య, సూపర్ వైజర్ టి. ప్రసాద్ వసతి గృహ సంక్షేమాధికారి పి.నాగకుమార్ , యం ఎల్ హెచ్ పి శివమ్మ, ఏ ఎన్ యం యు.చంద్రకళ ఆశా కార్యకర్తలు వెంకట సుబ్బమ్మ, గంగాదేవి, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ కేసులలో పెండింగ్ లో ఉన్న ఛార్జి షీట్లు పూర్తి చేయాలి

## బాధితులకు నష్టపరిహారం వెంటనే అందజేయాలి

## మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గోదా జాన్ పాల్

నరసరావుపేట, ఉదయం న్యూస్, జూలై 26 :



పల్నాడు జిల్లాలో దళిత గిరిజనుల పైన జరుగుతున్న దాడులు హత్యలు అత్యాచారాలను అరికట్టటానికి నిరంతరం పోరాటం చేస్తున్న నేపథ్యంలో గ్రామాలలో తారసపడుతున్న ప్రధాన సమస్యలపై శనివారం పల్నాడు జిల్లా కలెక్టరేట్లో జరుగుతున్న ఎస్సీ ఎస్టీ గ్రీవెన్స్ సెల్ నందు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ ఆధ్వర్యంలో మెమొరాండం ఇవ్వటం జరిగింది. పల్నాడు జిల్లాలో నమోదైన ఎస్సీ ఎస్టీ కేసులలో నేటికీ ఎన్నో కేసులలో చార్జిషీట్లు వేయక కేసులు పెండింగ్లో ఉన్నాయని, ఆ యొక్క కేసులకు సంబంధించిన బాధితులకు సంవత్సరాల తరబడి నష్టపరిహారం అందటం లేదని తక్షణమే అందేలా చూడాలని, అలాగే జిల్లాలో ఎన్నో గ్రామాలలో ఒక మనిషి చనిపోతే పాతి పెట్టడానికి ఆరడుగుల స్థలము లేక ఇబ్బంది పడుతున్న గ్రామాలకు స్మశాన భూములు కేటాయించాలని అన్నారు. ప్రధానంగా సంవత్సరాలుగా ప్రభుత్వానికి సంబంధించిన భూములలో పంటలు వేసుకొని సాగు చేసుకుంటున్నా ఎస్సీ ఎస్టీల వద్ద నుండి బలవంతంగా అధికార ఆర్థిక అహంకార బలంతో ఆక్రమించుకున్న వ్యక్తుల చేతులలో నుండి ప్రభుత్వం భూములను స్వాధీనం చేసుకోవాలని కోరారు. వేల ఎకరాలు జిల్లాలో ఉన్న భూ బకాసురుల వద్ద నుండి ప్రభుత్వం తీసుకొని సెంటు భూమి లేని ఎస్సీ ఎస్టీలకు పంచేలా ప్రభుత్వం మరియు ప్రభుత్వ అధికారులు కృషి చేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ తెలిపారు. అర్జీ ఇచ్చిన వారిలో దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్, గిరిజన సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోట నాయక్, బొంత కృష్ణ, కుందుర్తి చెన్నకేశవులు, కుక్కమూడి మరియదాసు, ఇచ్చిన ఉన్నారు.

# తొలి అడుగు సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఆదోని పట్టణ టిడిపి సీనియర్ నాయకులు

.కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)



ఆదోని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు గారి, ఆదేశాల మేరకు, ఆదోని టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు అన్న గారి, రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప గారు, ఆధ్వర్యంలో సుపరిపాల్లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సుల్తానాపురం గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ కూటమి ఏడదీపాలపై విస్తృతంగా కరపత్రాలు పంచుతూ కూటమి చేసిన అభివృద్ధి మరియు సంక్షేమంపై ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమాపతి నాయుడు అన్నగారు మాట్లాడుతూ ఎన్నికల హామీలను 90 శాతం అమలు చేశాం.కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో ఆనందం వెల్లివిరుస్తుంది.అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండాగా సీఎం చంద్రబాబు నాయుడు అడుగులు వేస్తున్నారు.
ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలోకి తీసుకొచ్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం.సుపరిపాలనలో– తొలి అడుగు కార్యక్రమం పట్ల ప్రజల స్పందన అద్భుతం గత పాలకులు అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు.సంక్షేమ పథకాలు అందాయా... ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ఇంటింటికీ వెళ్లి తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో షేక్ ముంతాజ్ గారు, గుడిసె కృష్ణమ్మ, రామస్వామి, రంగన్న, శివప్ప, నీలకంఠప్ప, ఉమ్మి సలీం, బసవరాజు, అయ్యన్న, లక్ష్మీనారాయణ, కృష్ణారెడ్డి, అంజి, సుబ్బు, వీరేంద్ర, నరసింహులు, శ్రీరాములు, మద్దిలేటి, శాదిక బేగం, వీరేష్, వెంకన్న,వెంకట్రావు, నాగరాజు, తిరుమల, పాల్గొనడం జరిగింది.

# అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం



పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, జూలై 26 :

కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని,18వ వార్డు, మరియు 15వ వార్డుల నందు ఈ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు వార్డులలో ఇంటింటికి వెళ్లి, సంవత్సరకాలంలో కూటమి ప్రభుత్వం గురజాల నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని మరియు సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గురజాల నియోజకవర్గ పరిశీలకులు కల్లం రాజశేఖర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఉన్నం నాగమల్లికార్జునరావు, పిడుగురాళ్ల యార్డు చైర్మన్ తురక వీరస్వామి, పిడుగురాళ్ల పట్టణ పార్టీ అధ్యక్షులు పాండురంగ శ్రీనివాస రావు, వార్డు ఇన్చార్జీలు మరియు పిడుగురాళ్ల
మండలం, టౌన్ లలోని వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్లు, యూనిట్ ఇంచార్జీలు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు, మహిళలు, యువత, పిడుగురాళ్ల పట్టణంలోని 18వ మరియు 15వ వార్డులలోని నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నిందితులకు కౌన్సెలింగ్



ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి జులై 26

హరిహర వీరమల్లు సినిమా విడుదల సందర్భంగా ఆర్ఆర్ థియేటర్ ప్రవేశ ద్వారం అద్దాలు ధ్వంసం చేసిన ఘటనలో శ్రీకాళహస్తి చెందిన చందు, రవి లతోపాటు ఏసుల పాత్ర ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా శుక్రవారం చందు, రవి లను స్టేషన్ కు పిలిపించి పట్టణ సీఐ గోపి కౌన్సిలింగ్ ఇచ్చారు. వీరి పై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు అనంతరం తహసీల్దార్ జనార్దన్ రాజు ఎదుట హాజరు పరిచారు. మరో నిందితుడు ఏసు పరారీలో ఉన్నాడని, అతన్ని త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని సీఐ గోపి తెలిపారు

# పోరుమామిళ్లలో ఘనంగా కార్గిల్ విజయ దినోత్సవ వేడుకలు

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



పోరుమామిళ్ల మాజీ సైనికుల కార్యాలయంలో శనివారం కార్గిల్ విజయ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎయిర్ మాన్ సి.బి.ఆర్ ప్రసాద్, ఎన్.ఎక్స్.సి.సి చైర్మన్ లింగాల జగన్ రెడ్డి, కర్నల్ రాంబాబు, కర్నల్ రవి, భక్తవత్సల రెడ్డి జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్, మేజర్ కార్తీక్, కెప్టెన్ రాముడు, కెప్టెన్ వెంకటయ్యలు పాల్గొన్నారు. ముందుగా జాతీయ జెండా వందనం, అమర వీరుల స్తూపానికి రిత్ ప్రెడ్ నిర్వహించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన నిర్వహించి కార్గిల్ విజయ దివాస్ గురించి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ కార్గిల్ విజయ దినోత్సవ వేడుకలు పోరుమామిళ్లలో జరుపుకోవడం గర్వంగా ఉందన్నారు. ఎందరో సైనికులు దేశం కోసం అశువులు భాషారని వారందరినీ స్మరించుకుంటూ ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుంచి ఒక చోటికి ఏర్పడి ఇంతటి ఘన సమావేశం జరుపుకోవడం మన అందరి అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు వారి సతీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ సాంస్కృతిక రాజకీయ చైతన్య పాదయాత్ర

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి



"విశ్వబ్రాహ్మణ సాంస్కృతిక రాజకీయ చైతన్య పాదయాత్ర" ద్వారా హైదరాబాద్ నుంచి జగద్గురు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం వరకు పాదయాత్రను సాగిస్తున్న "బ్రహ్మ శ్రీ పుష్పగిరి విశ్వనాథుల" మరియు వారి మిత్రబృందానికి..ప్రొద్దుటూరు రోడ్డులో ఉన్న ఎస్ సి సి ఆర్ ఫంక్షన్ హాల్ దగ్గర నుంచి..
మైదుకూరులో వెలసిన జగద్గురు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థానం వరకు సంఘీభావంగా పాదయాత్రను కొనసాగించి, వారికి వీడ్కోలు పలికిన కడప జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు.ఈ కార్యక్రమంలో గొడ్లవీటి సుబ్రహ్మణ్యం ఆచారి, చిన్నదండ్లూరు విశ్వనాథ్ ఆచారి, మృత్యుంజయ ఆచారి, దేవేంద్ర ఆచారి, సురేష్ ఆచారి మరియు మైదుకూరు నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము.

# టీబీ ముక్తి భారత్ కార్యక్రమం

ఉదయం న్యూస్ చాగలమర్రి




టీబీ ముక్తి భారత్ కార్యక్రమం లో భాగంగా చాగలమరి మండలం బ్రాహ్మణ పల్లె గ్రామం లో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా సాయంత్రం పూట ఎవరికైనా విడిచి విడిచి జ్వరం రావడం, గళ్ళ పడడం, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారు తప్పకుండా గళ్ళ పరీక్ష చే ం ు ం చ ు కో వా ల ని తెలియజేయడం జరిగింది. ఈ పరీక్షలో టీబీ అని నిర్ధారణ అయితే
ఆరు నెలల పాటు ఉచితంగా మందులను అందిస్తామని తెలియజేశారు. షుగర్ ఉన్నవారు, ధూమపానం తాగేవారు మరియు ఆల్కహాల్ సేవించేవారికి టీబీ వచ్చి నయము కానీ వారి కుటుంబ సభ్యులకు ఈ టీబీ అనేది వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని, కాబట్టి అనుమానం ఉన్నవారు ప్రతి ఒక్కరు కూడా ఈ పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రామలింగారెడ్డి,ఎం ఎల్ హెచ్ పి హుస్సేన్, ఏఎన్ఎం నర్సమ్మ, ఆశా వర్కర్ విజయలక్ష్మి పాల్గొనడం జరిగింది.

